# మధురాంతకం రాజారాం

# వానకోటు




ఊరికొచ్చినప్పటినుంచీ సదరాబాబు కొకటే చిరాకుగా వుంది.

అన్నట్టు చిరాకు సంగతి అటుంచి, ముందుగా 'సదరాబు' గురించి చెప్పాలి.

సదరాబాబు అసలు పేరది గాదు. డాక్టరు చదివి, డాక్టరునే పెళ్లాడి, ప్రస్తుతం విదేశాల్లో వున్న పినతల్లి అతడికి 'శరత్‌బాబు' అని నామకరణం చేసింది. చదువుకునే రోజుల్లో ఆమె శరత్ సాహిత్యమంటే ప్రాణాలు విడిచి పెట్టేస్తూ వచ్చిందట. విదేశాల్లో స్థిరపడి ఆ వృత్తి వల్ల లభించే జీవన మాధుర్యాల్ని చవిచూసిన తర్వాత యివన్నీ చేస్తుందో లేదో గానీ, అక్క గారి కుమారుడికి పెట్టిన పేరుమాత్రం ఆ చిన్ననాటి సరదాకు ఒక చెరగని గుర్తుగా మిగిలి వుండిపోయింది.

స్కూల్లో అయ్యవార్లు చెప్పే చదువు పరదా ఏమాత్రమున్నా లేదని శరత్‌బాబు కేనాడో తెలిసింది. మానేసేవాడే! కానీ దుతో అతడికి తల్లిదండ్రుల సహాకారం బొత్తిగా లేకపోయింది. తండ్రి బేతంచెర్ల శివా తానుపట్టిన కుందేటికి మూడేకాళ్ళన్నా "ఒరే అబ్బీ! అదేం కుదరదు. నీపేరు స్కూలు రికార్డుల్లో వుండాల్సిందే. నువ్వు గూడా హాస్టల్లోనే వుండు. చదివేదీ, చదవకపోవడమనేది నీ ఓపికనుబట్టి నువ్వు చూసుకో! పరీక్ష హాల్లో నే

నీకు వీలయినంత తోడ్పాటు దొరికేటట్టుగా నేను చూస్తాను. అంతకు మించితే పరీక్ష పేపర్ల వెనకంటే మనుషుల్ని పంపిస్తాను. సరేలే! నా పాట్లేవో నేను పడతానన్నానుగదా! నీకేం భయం?" అంటూ భరోసా యిచ్చేశాడు.

ఆ లైన్లమీద అప్రతిహతంగా సాగుతూ సాగుతూ వచ్చిన శరత్‌బాబు చదువుకు యింటర్మీడియట్ పూర్తయిందని పించేటప్పటికి మాత్రం కాస్తా బ్రేకు పడిపోయేటట్టు తోచింది.

అప్పుడైనా బియ్యేలోనో, బియ్యెస్సీలోనో సీటు సంపాదించడమైతే శివారెడ్డికది పెద్దపనేం గాదు. కానీ ఆరునూరయినా, నూరు ఆరయినా శరత్‌బాబును ఇంజనీరు చెయ్యాల్సిందేనని డాక్టరు మరదలు దగ్గరనుంచీ తాఖీదొచ్చి పడింది. అత్తెసరు మార్కులతో ఇంటరు గట్టెక్కిన శరత్‌బాబెక్కడ? ఇంజనీరింగులో సీటెక్కడ? ఇదేం గొడవరాబాబూ అని పాపం, శివారెడ్డి గాబరా పడిపోయాడు.

ఈ సందర్భంలో అనుభజ్ఞులైన శ్రేయోభిలాషులు కొందరు శివారెడ్డికి 'రెస్క్యూ' గా వచ్చి నిలబడ్డారు. డబ్బు పెట్టగలిగితే దొరకని వస్తువేదీలేదని వాళ్ళ మూలంగా శివారెడ్డికి తెలిసొచ్చింది ఈ చేత్తో డబ్బు ముట్టజెప్పి ఆ చేత్తో కోరిన డిగ్రీ పుచ్చుకునే సావకాశాలను గురించి నోరూరేటట్టుగా, చవులు పుట్టేటట్టుగా వాళ్లు శివారెడ్డికి వివరించారు.

బేతంచెర్ల శివారెడ్డికి డబ్బుకేం కొదవ? ఒక్క చింత మాసూలే పదివేలకు తగ్గదు. పసుపులో పదిహేనువేలు గ్యారంటీ. చెరకు, బెల్లం ధర పలికితే యాభై వేల దాకా ఇనప్పెట్టెలో వున్నట్టే. బిడ్డ చదువుకోసం ఒక లకారం తనది కాదనుకుంటే ఏం పోయింది?

ఏం పోలేదు. సీటు దొరికింది. శరత్‌బాబు బెంగుళూరు చేరి అక్కడొక ఇంజనీరింగు కాలేజీలో కుదురుకున్నాడు. ఇది రెండో సంవత్సరం.

సుమారు పాతబస్తీ నుంచి మహానగరానికి మకాం మార్చిన తర్వాత గడచిన పదాదికాల ముందే, అది శరత్‌బాబు జీవితంలో కీలకమైన ఘట్టమని ఒప్పుకోవాలి. లోకాన్ని సమ్మోహితం చేయడానికి తన కందుబాటులో వున్న ఏకైక సాధనం వచ్చే డబ్బే పరమ రహస్యం. ఈ వ్యవధిలో అతడి వశ గతమైపోయింది. నూరు మంది మనుష్యుల్లో నుంచి ఒక్కణ్ణి ప్రత్యేకించి చూపగలిగేది అతడి వేషమేనని తెలుసుకున్నాడు. అంతటితో దుస్తులపైన, దర్జీలపైన చేయగలిగినన్ని ప్రయోగాలు చేసి చూశాడు. బెల్‌బాటం పాంట్లు, పొట్టి చేతుల స్లాకులు, బిగువైన జీన్ షరాయిలు, టీషర్టులు వదులుగా పైజామాలు. జిగేల్మనిపించే అల్లిక

వన్నెతో గూడిన జుబ్బాలు, రంగు రంగుల స్టిక్కర్లు, కోట్లు, షైలు.... అంతేనా? పాదరక్షలలో, సులోచనాలలో, శిరోజాలంకరణలో అంతటా వైవిధ్యమే! పూట పూటకూ ఒక వేషంతో, గంటగంటకూ ఒక భంగిమతో అతను కనిపించడం పరిపాటి అయిపోయింది. అసలు పేరు మరుగునపడి, అతడు సరదా బాబుగా స్థిరపడిపోయింది కూడా అందుకే.

అయితే వేసవి సెలవుల అనంతరం తిరిగి వెళ్ళేటప్పటికి తన చుట్టూరా నెలకొన్న కాలేజి వాతావరణంలో సరదా బాబుకు కొంత మార్పు కనిపించింది. ఎగతాళిగా చూడ్డం, గుసగుసలాడుకోడం, కిసుక్కున నవ్వుకోడం, ఏమిటిదంతా? సరదా బాబుకు భలే కోపమొచ్చింది. ఓ యబ్బో, వీళ్ళ ఎగబాటుకు కారణమేమిటో తనకు తెలియక పోయిందా? ఏంలేదు. మొదటి సంవత్సరం పరీక్షలో తన కన్ని సబ్జెక్టులలోనూ సింగిల్ డిజిట్టు మార్కులే వచ్చాయట! వస్తే వచ్చాయి, వీళ్ళ మాదిరిగా తనకేం చదువుకు తీరాలన్న కక్కుర్తి లేదే! బోడి యింజనీరింగు? ఇది చదివితే ఎంత? చదవకపోతే ఎంత? పులి [illegible]క పొడ మాసిపోతే నష్టమా?

తోడి విద్యార్థుల సాహచర్యంలో యిమడ లేక తనకు తానే లీవు "అవెయిల్" చేసుకొని, దసరా సెలవులకింకా ఒక నెలరోజులుండగానే స్వగ్రామానికి చెక్కేశాడు సరదా బాబు.

డీలక్స్ బస్సులో వచ్చి చిత్తూరులోదిగాడు. అక్కడి నుంచి ఒక "నాన్ స్టాప్" లో సీలేరుకు ప్రయాణం చేశాడు. సీలేరు నుంచీ బేతంచెర్లకు ముప్ఫైమైళ్ళు, ఆ రూటుపైన ఒక డొక్కు బస్సు రోజుకు మూడుసార్లు రాకపోకలు సల్పుతుంది.

సరదా బాబులో చిరాకు రగులుకోడానికి అంకురార్పణ జరిగింది ఈ సీలేరులో. కాఫీ కోసమని ఒక హోటల్లోకి వెళ్తే కుర్రాడు గ్లాసులో మంచినీళ్ళు తెచ్చిపెట్టాడు. బట్టలుతికిన నీళ్ళకు మల్లే అవి మురికిగా వున్నాయి. నోట్లో పోసుకుంటే యింపితం గాని రంగు, కుండలో కొద్ది రోజులు మురిగినట్టుగా ఏదేమిటో చెడు వాసన గూడా?

"ఛీఛీ, యివేం నీళ్ళు?" అన్నాడు సరదా బాబు.

"మంచి మాటేలే! ఈ నీళ్లయినా యిక్కడికెలా వొచ్చినాయని అడగవే? రెండు మైళ్ళ నుంచీ పిపాయిల్లోతీసుకొస్తావుండాం? ఏట్లో నీళ్ళు పారి మూడేండ్లయింది. ఊల్లో బాయిలన్నీ వట్టిపోయినాయి. తాగేందుకు మంచినీళ్ళు సప్లయి చేయులేక నాలుగైదు ఓటల్లు గూడా మూతబడిపోయినాయి. ఏ వూరి నించీ వొచ్చి వుండావో ఏమో? మా కష్టాలు నీకేం తెలుస్తాయి?" అంటూ హోటలు కుర్రాడు నొచ్చుకున్నాడు.

బస్సులో కొందరు ప్యాసెంజర్లు సరదా బాబును గుర్తు పట్టేశారు. సదుపాయంగా కూచోడానికి కిటికీ ప్రక్కన సీటు కల్పించారు. ఒక బొద్దు మీసాల ముసలాయన "ఏం నాయనా! నువు బేతంచెర్ల శివారెడ్డి కొడుకువి గదూ?" అంటూ పరిచయ ప్రసంగం గూడా మొదలెట్టేశాడు- "అద్సరే! బెంగుళూరులో నంట గదా నువు చదువుకునేది? అక్కడే వుండిపోరాదా? ఇక్కడేముందని వొచ్చినావు? చూడు, చేన్లల్లో శనిగచెట్లు మాడిపోయింది. చెరుకు తోటకు తడి విడిచిపెట్టేస్తిమి. వరిపైర్ల మాట చెప్పనే అక్కర్లా. పంపు కింటికి సప్పిక దొరక్క గొడ్డకు డొక్క లెండిపోయి పందిళ్ళ పైన కసువు పోగులేదు. ఒకటి అరా బోరింగు బావులుండబట్టి సరిపోయింది గానీ లేకుంటే తాగే నీళ్ళు గూడా లేక ఏ పరాదేశమో వెళ్ళిపోయి వుందుము"

సరదాబాబుకు బీదపడుపులంటే బొత్తిగా నచ్చవు. అతడు ముఖం చిట్లించుకుంటూ "ఇక్కడెప్పుడూ యిదే గోడు! బెంగుళూర్లో నయితే ప్రతిరోజూ వానే!" అన్నాడు.

"నాయన్నాయినా! ఆ మాట నిజమే. మేం గూడా పేపర్లు చూస్తావుంటాం గదా! అక్కడెక్కడో ఉత్తరదేశంలో వరదలొస్తాయి. తూరుపు సీమలో ఊళ్లు మునిగిపోతాయి. అంతెందుకు మన 'ఆంధ్రా' లో గూడా పెద్ద నదులన్నీ పొంగిపొర్లిపోతాయి. కానీ రాయల సీమలో మాత్రం చినుకు పడదు. క్రమంగా మూడేండ్లు వానలు కురిస్తే, ఆ తరవాత అయిదేండ్ల పొడుగునా కరువే! ఏం చెయ్యాల? అంతా మన మడిగొచ్చిన రాత!"

'నీలాంటి పడుపుగొట్టు ముఖాలుండడం వల్లనే రాయలసీమలో వానల్లేనిది' — బిగ్గరగా అరిచి చెప్పాలనిపించింది సరదాబాబుకు. మనసులోని చిరాకు మరింతగా ఉరకలెత్తింది. ఇంత కాలంగా ఎట్లా జరిగితే తనకేంగానీ, యిప్పుడు మాత్రం అర్జంటుగా వాన కావాలి. వానలో సరదాగా తిరగాలని తాను వంద రూపాయలు పెట్టి వానకోటు కొంటే వాన రాకుండా పోవడమా? అదేం కుదరదు. వాన కురవాలి, కురుస్తుంది. కురవ కెక్కడపోతుంది?

ఇంటికొచ్చి చేరుకున్నాడు. తండ్రికెప్పుడూ వ్యవహారాలతో, పంచాయితీలతో సరిపోతుంది. తల్లికింటి పనులు చక్కబెట్టుకోడమే తలకుమించిన పని. సరదాబాబుతో తీరికగా బాతాఖానీ కొట్టుకోగలవాడు కొండారెడ్డి తాత ఒక్కడే! ఆయన శివారెడ్డికి పినతండ్రి. బిడ్డల్లేక శివారెడ్డినే దత్తు చేసుకున్నాడు. రెండు పాయిలుగా చీలిన ప్రవాహం మళ్ళీ కలసినట్టుగా ఆస్తులు రెండూ కలిశాయి. క్రింద హాల్లోని వాలుకుర్చీ కొండారెడ్డి తాత సింహాసనం. ఆయన తనకు తానుగా గృహపాలకుడి హోదా అంటగట్టుకుంటాడు. వాస్తవానికి ఆయన చేసేది ద్వారపాలకత్వం.

"ఏం తాతా! మన వూళ్లో వాన లేపడవా?" అన్నాడు సరదాబాబు.

"ఒరే నాయనా! అప్పుడప్పుడూ యిట్లా వానల్లేకపోతేనే మంచిది. ఎందుకంటావా వానలు కురిసి, వరదలొచ్చి, చెరువులు నిండి దేశం సుభిక్షంగా నుండే కూలిపన్లకు కొరత వుండదు. ముప్పూటలా కడుపునిండితే సన్నకారు జనానికి కళ్లునెత్తిపై కొస్తాయి. ఒక పక్క కడుపు మాడుతూ వుంటేనే నీ వాళ్లు చెప్పిన మాట వినరు. కరువొచ్చిందనుకో! గింజాగిత్రా బదులివ్వించమనీ, అప్పోసప్పో యిచ్చి ఆదుకోమనీ, నగానట్రా కుదవపెట్టుకోమనీ మన చుట్టూ దేబిరిస్తారు. మనకు తెలివనేదుంటే దీపముండేటప్పుడే యిల్లు సర్దుకోవాల, బావులు, ఇండ్లు కట్టుకోవాలన్నా, మళ్లకు చెరుకు మట్టి తోలించుకోలన్నా యిట్లా వానల్లేని కాలంలోనే మేలు. ఇదంతా నువ్వెప్పుడు తెలుసుకుంటావో ..."

"కాదులే తాతా! నీకేం తెలియదు. నేను కొత్తగా వానకోటు కొనుక్కున్నాను. వాన లేనిదే వానకోటు తొడుక్కోడానికి వీల్లేదు. అందుకని అత్యవసరంగా నాకిప్పుడు నాలుగు దుక్కుల వాన కావాలి' అని చెబితే ఈ ముసలాయన కేమర్థమవుతుంది? .... సరదాబాబు తలపులన్నీ అతడి వానకోటు పైకి వెళ్లి మూగపోతున్నాయి. ఊరికి రావడానికి రెండురోజులు ముందుగా కొన్నది. గాజు పలకకు, నూలు బట్టకు మధ్యస్థంగా ప్లాస్టిక్కుతో రూపొందింది, ఎంత నునుపో! ఈగ వాలినా జారిపోవలసిందే. మెడ దగ్గరనుంచీ పాదాలదాకా గుండీలు పెట్టుకోవచ్చు. తలపైన టోపీలా అమర్చుకోవచ్చు. ఒంటిపైన వాన చినుకుపడే అవకాశమే లేదు. తొడుక్కుని వానలో తిరిగితే ఎంత సరదాగా వుంటుందో! ఛీ ఛీ! ఈ రాయలసీమలో వానలే పడవే! .... సరదాబాబుకు ఆకాశం వైపు చూడ్డమే పనైపోయింది.

ఈ ప్రతీక్షలో వారం పదిరోజులు భారంగా దొర్లిపోయాయి,

ఒక రోజు వుదయం నిద్రలేచి ఈవలికి వచ్చేసరికి నీళ్లు చల్లినట్టుగా నేల తడిసివుంది. చెమ్మగాలి రివ్వురివ్వున వచ్చి చర్మానికి సోకింది. సరదాబాబు హాల్లోకి పరుగెత్తుకుంటూ వెళ్లి "ఏం తాతా! రాత్రి వానొచ్చిందా?" అని వాకబు చేశాడు "ఆఁ, ఏం వానలేరా! ఒక జల్లొచ్చిపోయింది" అన్నాడు కొండారెడ్డి తాత.

'జల్లొచ్చిపోయిందిగదా! జడివాన మాత్రం రాకపోతుందా?'

ఒక మధ్యాహ్నం భోజనంచేసి భుక్తాయాసంతో పడుతున్న సరదాబాబు ఆలస్యంగా నిద్ర లేచాడు. గదంతా చీకటిగావుంది. గడియారం వైపు చూశాడు. గంటనాలుగున్నరే అయితే యిలా వుందేమిటి? కిటికీలో నుంచీ వెలుపలికి చూశాడు. ఆకాశాన మదపుటేనుగుల్లా, నడగొండల్లా నల్లటి మేఘాలు కదిలిపోతున్నాయి. సరదాబాబుకు పరమానందమైపోయింది. తటాలున పెట్టె తెసి వానకోటు పైకి తీశాడు. ఎలాగైనా సిద్ధసంకల్పుడే!

ఇంతింత లావు వాన చినుకులు జల్లు న రాలి ఎండకు డస్సిపోయిన నేల తల్లిని రావురు మంటూ ముద్దెట్టుకుంటున్నాయి.

తొందరతొందరగా కోటుతొడు న్నాడు. అద్దం ముందు నిలబడి తనివి తీరేట గా తన కొత్త వేషాన్ని చూచుకున్నాడు. రచరా హాల్లోకి వచ్చేశాడు.

"ఒరే యొరేయ్! ఏందిరా నా రా! ఏం వేషం అది?"

సరదాబాబు కాళ్ళకు బ్రేకుల పడిపోయాయి.

"నీకు పుణ్ణెముంటుందిరా తండ్రీ! ముస్తాబులో మాత్రం బయటి కెళ్ళొద్దు ఇదేం బెంగుళూరా? అక్కడైతే సిమెంట రోడ్లు, పాలుపోసి పాలెత్తుకోవచ్చు. ఇక్కడ కాదే! వట్టి బురద, రొంపి, రొచ్చు. అదలా ండనీ! చూచినవాళ్ళు పగలబడి నవ్వుకోర వెళ్ళు వెళ్ళు ముందా తొడుగు విప్పిపెట్టు"

సరదాబాబుకు పుక్రోషం ముంచుక చ్చింది. వాలు కుర్చీతోసహా అలాగే ఆ ముసల మన్ను వానలోకి దొరిలించేస్తే బాగుండు నని చింది. కానీ ఒక క్షణం ఆగి ఆలోచించేసరికి యన మందలింపులోనూ కాస్త నిజం లేక లేదని తోచింది. చటుక్కున యింకొక కొత్త ఊహ తట్టడంతో ఆతడు లోపలికి వెళ్ళినట్టే గబగబా మిద్దె మెట్లెక్కి డాబాపైకి వచే ాడు.

అక్కడక్కడ చెట్లు, వాటి నడువ గుడిసెలు, తొలిడీలు,పసారులు, పూరిళ్ళు. క ట్టాలు మొదలైన వని అడివిలో సమావేశమైన క్షుద్ర జంతువుల్లా వున్నాయి. మధ్యగా మృ రాజం లాంటి మేడ, ఆ మేడ డాబాపైన గోడ కానుకుని నిల్చున్నాడు సరదాబాబు. ండల పైన వరదాలు వ్రేలాడదీసినట్టు, తోష పైన చీకటి ముసుగులు కప్పినట్టు, ఊరు పూ ంతా వత్తగుల్లలా తవలోకి తాను ముడుచు ోయే టట్టు వాన కురుస్తోంది. మేతకువెళ్ళిన గొడ్డు గోడలు ఎవరో వెన్నంటి తరిమినట్టుగ పరు గెత్తుకొస్తున్నాయి, వాటి పరుగంద ేక వెనుకబడి, తడిసి ముద్దయిపోయి చ్చిన పశువుల కావర్లు 'హేయ్, హేయ్' అ అది లిస్తూ గొడ్ల మ పందిళ్ళక్రింద గుంజలక కట్టేస్తున్నారు, వానవీళ్ళ ఉరవడితో వీధిపి ంతా కాలవగా మారిపోయింది. ఎక్కడివాళ్ళ క్కడ గూళ్ళలాంటి యిళ్ళల్లో దూరుతున రు. చూస్తూ చూస్తూ వుండగానే ప్రాణుల చలనం మటుమణిగి పోవడంతో సరదాబా లో మళ్ళీ చిరాకు మొదలైంది. వాన స్తే మాత్రం సరిపోయిందా? అందులో " ర్ రెయిన్" చేసేదేదయినా వుండొద్దా?

సరిగ్గా ఆసందర్భంలో వీధి కటు ై పున పదిగజాల దూరంలో వున్న మట్టి వి లో మంచి బిగ్గరగా కేకలు వినిపించాయి, " య వోయ్, అమ్మోయ్! తూము తీసినట్టుగా ళ్ళు దూరేత్తా వుండాయి" అంటూ ముగ్గురు లు బిలబిలా బయటికి దూసుకొచ్చి బిక్కు క్క మంటూ వసారాలో నిలబడి పోయారు.

సరదాబాబులో ఆసక్తి చిగురెత్తింది.

—మేడకెదురుగా వున్న ఈమట్టిమిద్దె దరిద్రానికి మారుపేరు. మట్టినేల, మట్టిగోడలు, పైకప్పు గూడా మట్టే. పిట్ట గోడలుండవు గనుక జోసిగా సమాధిలా వుంటుంది. కిటికిల్లేవు గనుక లోపలిగాలి కదలదు, చీకటి గుయ్యారం. అందుతో మనుషులెలా జీవిస్తున్నారో తెలియదు. అసలందులో నివసించేవాళ్ళు మనుషులే ననుకోడానికిమనస్కరించరు. "దెష్ట పీనుగులు" అంటుంటుంది అమ్మ. "మొండి ముండా వాళ్ళు" అంటుంటాడు కొండారెడ్డి తాత. కూతుళ్ళ నెవడు కనమన్నాడు? కట్నాలిచ్చి వాళ్ళ కెవడు పెళ్ళిళ్ళు చెయ్యమన్నాడు? అందుగ్గాను అప్పులిచ్చినప్పుడు మాత్రం బేతంచెర్ల శివారెడ్డి మంచోడే! అప్పులు తీర్చలేకపోతే అందు కేవడిది జవాబుదారీ? అయిదెకరాల మడి య్యలో మచ్చుకయిదు సెంట్లు మిగుల్చుకోకపోయినా బింకం చావదే! నాన్నగారు సతపోరుతున్నారు "ఒరే గంగిరెడ్డీ! ఊరి శివారులో నీకు జాగా చూపిస్తాను. అక్కడోక యిల్లేసుకో! ఈజాగా నాకు వదిలిపెట్టు, నా పశువుల కొట్టాలు నేనిక్కడకి మార్చుకుంటాను" అనీ. వినిపించుకోడే? పీడి బ్రతుక్కు ఊరి మధ్యన పుట్టి గట్టుకుని పూరేగాలంటాడు. పూటపూటకూ తిండికి లాటరీ! కట్టుకున్న బట్ట విప్పితే మరు బట్ట వుండదు. వరసగా నిలబడితే దిష్టిబొమ్మల ప్రదర్శనమే. అదిగో....అనుకుంటూ వుండగానే వచ్చేశాడు....

నిజమే. గంగిరెడ్డి దిష్టిబొమ్మలా గేప్తున్నాడు నడుముకు నాలుగుమూర్ల పంచ చుట్టుకున్నాడు. చెంగులు పైకిదీసి మొలతాడు సాయంతో గోచీ పెట్టుకున్నాడు. శరీరంపైన అంతకు మించిన ఆచ్ఛాదనం లేదు. లోపల నుంచి తీసుకొచ్చిన నిచ్చెనను పైకప్పు కానించాడు. "ఉండుండు. నిచ్చెనెక్కడైనా జారేను!" అంటూ యింటావిడ బయటికి వచ్చేలోగా నాలుగు మెట్లెక్కేశాడు. పైకప్పుకు అంచుగా పెట్టిన యిటుకరాళ్ళ వరసలోనుంచి ఒకరాయి జారి దభేలున క్రింద పడింది. నిచ్చెన ఒక వైపుకు ఒరిగింది. ఎక్కడ పడిపోతుందోనని గంగిరెడ్డి క్రిందికి దూకేశాడు. ఆదూకడంలో తలపైన వేసుకున్న గోనె సంచి జారి యింటి ముందర నిలచిన వాన నీటిలో పడిపోయింది. గంగిరెడ్డి గూడా పడి పోవలసిందే భార్య గట్టిగా పట్టేసింది,

—"అరరే, కొంచెంలో తప్పిపోయిందే!" సరదాబాబు కాస్తా యిబ్బందిగా ఫీలయ్యాడు. తన సరదాకు విఘాతం కలిగినప్పుడల్లా అతడికి చిరాకుగానే వుంటుంది.

"చెప్తే వినిపించుకోవే! కురిస్తే కురవనీలే! వాన వెలిసిన తర్వాత చూసుకోవచ్చు. నువు లోపలికి పద" అంటూ నిచ్చెన కడ్డంగా నిలబడింది గంగిరెడ్డి భార్య.

"తప్పుకోయే యెర్రి మొగమా! ఇల్లంతా మడుగై పోయినాక పైకెక్కి ఏం చేస్తావు?" అంటూ రెక్కబట్టుకుని భార్యను ప్రక్కకుతోసి గంగిరెడ్డి నిచ్చెన నందుకున్నాడు. భార్య నిచ్చెనను తొక్కి పట్టుకుంది. జాగ్రత్తగా మెట్లెక్కి కప్పు మీదికి చేరుకున్నాడు. అప్పటికే కప్పు మీ/ద బెత్తెడు లోతు నీళ్లు నిలిచిపోయాయి. పైకి వెళ్ళగానే తూము దగ్గర చేరుకున్న చెత్తా చెదారం తీసేశాడు. గొట్టంలోనుంచి నీళ్ళు జోరుగా క్రిందికి దూకేస్తున్నాయి.

ఒకటే స్థాయిలో మద్దెలపైన దరువు మ్రోగినట్టుగా వాన కురుస్తోంది.

గంగిరెడ్డి కట్టుకున్న పంచె బాగా తడిసి బరువెక్కి పోయింది. తలపైనుంచి జారిన వర్ష ధారలు కనుగొలుకుల్లో పడడం వల్ల కళ్ళు మూసుక పోతున్నాయి. కప్పుపైన ఎక్కడెక్కడ బొరియలేర్పడిందీ తెలియడంలేదు.

ఏం చేయటానికి తోచక పిచ్చెక్కిన వాడిలా అటూ యిటూ పరుగులు తీశాడు. ఒకచోట నీళ్ళు తీసిపోయి చిన్న లంకలా మట్టి కనిపించింది, "ఇక్కడ కురుస్తోందా.... యిక్కడ?" అని గొంతెత్తి అరుస్తూ, కాలితో తొక్కిచూడబోయాడు, పాదం జర్రున జారింది. ఎవరో ఎత్తి కుదేసినట్టుగా బురదనీటిలో బోర్లగిలబడిపోయాడు.

— 'భలే భలే, బాగా జరిగింది!' పడుచు గుర్రం సకిలించినట్టుగా నవ్వసాగాడు సరదాబాబు. వానహోరుతో పోటీపడినట్టుగా అతడి నవ్వు యింకా యింకా సుళ్లు తిరుగుతూనే వుంది.

— తూలి పడిపోయిన తాకిడికి ఒళ్ళంతా దిమ్మెక్కి పోయినట్టుంది గంగిరెడ్డికి. వెంటనే తేవలేకపోయాడు. బురద పులిమినట్టున్న ముఖాన్ని పైకెత్తాడు. ఒక చేత్తో కప్పును గట్టిగా పట్టుకుని లేవడానికి ప్రయత్నించాడు, మొలతాడు పాతది. 'పుటుక్కు'మన్నచప్పుడు అతనికి వినిపించనేలేదు. ఎట్లాగో, ఎంతో పూనికపైన మెల్లగాలేచి నిల్చున్నాడు. ఇంకా తన స్పృహలోకి పూర్తిగా రాలేదను. ఎందుకో మరి, పడిలేచిన మీదట ఒళ్లు తేలికై పోయినట్టుంది ....

— రాయిపెట్టి కొట్టగా పగిలిన విద్యుద్దీపంలా సరభాబాబు నవ్వు ఆగిపోయింది. ఎ.... ఎ....ఏమిటది? గంగిరెడ్డి రూపమా? ఆదిమ మానవుడి ఆకారమా? పాకు తిన్నట్టుగా అతడి శరీరం కొయ్యబారిపోయింది. ఒక క్షణం .... రెండు క్షణాలు .... మూడో క్షణాన అతడు వెనుదిరిగి తుపాను గాలిగా క్రిందికి కొట్టుకపోయాడు.

గదిలోకి వెళ్లగానే వానకోటు తీసి ఓ మూలకు గిరవాటు పెట్టాడు.

బేతంచెర్లలో వుండి వుండీ వాన జల్లులు పడుతున్నాయి. కానీ ఆ తర్వాత సరదాబాబు వానకోటును తాకి వుంటే ఒట్టు!